# పకపక బెకబెక

ఎం.ఎస్. ప్రసాద్

"మనిషి పుట్టుకతోనే ఏడవటం మొదలుపెడతాడు. కానీ నవ్వడం ద్వారా ఎంతో నేర్చుకుంటాడు. నవ్వు నరాలకి ఆరోగ్యం!"

అంటూ బామ్మ చెప్తూండేది. పసుపురాసిన ముఖానికి కాసంత కుంకుమ బొట్టుతో-ఇంత కొప్పులో ముద్దమందారంతో సదా చిరునవ్వు, శాంతం ఆభరణాలుగా మసిలిన మనిషి ఆమె. ఊహ వచ్చిందగ్గర్నుంచీ ఆ సూత్రం పాటిస్తున్నాడు లక్ష్మణమూర్తి. ఏడుపు వచ్చినప్పుడల్లా విరగబడి నవ్వుతుంటాడు. 'మనసు కవి' అన్నారుగా 'నవ్వినా ఏడ్చినా కన్నీళ్ళే వస్తాయి' అని. ఏదో రూపంగా కన్నీళ్ళు బైటపడటమేగా అతనికి కావాలి.

పెళ్ళయి పదేళ్ళయ్యింది. ఓ కుంకా, కుంకీ పుట్టేశారు. చేతికందిన నోట్లు పేకముక్కల్లా అన్నిటికీ సర్దేస్తే పదిహేనో తారీఖుకల్లా అప్పులు మొదలౌతున్నాయని విచారిస్తూ వుంటే- ఈ భార్యామణి ఊర్మిళ వచ్చి "ఏమండీ పెళ్ళయి దశాబ్దం నిండబోతున్న సందర్భంగా మన పెళ్ళిరోజు ప్రేమకు చిహ్నమైన 'తాజ్‌మహల్' దగ్గర జరుపుకుందామండీ" అని కోరింది. గుండెల్లో ఫిరంగులు మోగినట్లయింది.


"పిల్లలకి శలవుల్లేవు కదే" అన్నాడు... అప్పటికీ-

"ఆ... వారం రోజులకేమొచ్చె. వాళ్ళని దార్లో మా పుట్టింట్లో వదిలి వెళ్ళొచ్చేద్దాం- అప్పుడప్పుడూ ఇలాటి హనీమూనులుంటేనే సర్దా అండీ" అంది.

"తేనె... వెన్నెల నేనింట్లోకే తెస్తాగా- ఎందుకూ అనవసర ఖర్చు చెప్పు?"

"నేనేదడిగినా ఖర్చు ఖర్చు అంటారు. ఈసారి మాత్రం తప్పకుండా మీరు నా మాట వినాల్సిందే. మనం 'ఆగ్రా' వెళ్తున్నాం! అంతే!" అంటూ వెళ్ళిపోయింది.

చుక్కలు తాకే ధరల్ని రాకెట్లలో వెళ్ళినా అందుకోలేకపోతున్నారు, అదుపు చేయలేకపోతున్నారు. ఇప్పుడు 'ఆగ్రా' కంటే చేతిలో కనీసం రెండువేలైనా వుండొద్దూ... అదుగో... అప్పుడు ఏడుపు ప్రారంభమైంది లక్ష్మణమూర్తికి. అందర్లా కాదుగా... "పకపకపక... బెకబెకబెక..." అంటూ నవ్వు రూపంలో. భార్యకి అలవాటే గనుక ఓసారి వచ్చి చూసి వెళ్ళిపోయింది.



ఇంతలో ఏడేళ్ళ కొడుకు కుంక వచ్చి... బెకబెక... విరగబడి నవ్వుతున్న తండ్రిని భయంగా చూసి "నాన్నా" అని పిల్చాడు.

నవ్వు ఆపి కోపంగా వాణ్ణి చూస్తూ "ఏరా నువ్వు కూడా ఏ అమెరికానో, ఇంగ్లండో పోతానంటావా కొంపదీసి!" ఘర్జిస్తున్నట్టు అడిగాడు.

"కాదు నాన్నా ఓ లెక్క చెప్పు!"

"ఊ... తగలడు..."

"వాల్ నాట్లులెంత డాడీ...?"

"వెధవా! వెధవానీ వెధవా! ఆ మాత్రం తెలీదురా? వాల్‌నాట్లులా? పర్లే- దాటెందుకు అల్మారాలో కాలిక్లేటరుందీ పట్రా..."

"అది నాకు అచ్చంగా, సొంతంగా నాకే ఇచ్చేయి పితాశ్రీ... ఇహ విన్నప్పలు లెక్కలడగను..."

"ఓసారి నాన్నా, ఓసారి డాడీ, ఓసారి పితాశ్రీ... ఎదవ సంకరం చదువులు... పో బైటికి భడవకానా..." వాడు తుర్రుమన్నాడు.

ఎలాగైతేనేమి- పెళ్ళయిన పదేళ్ళకి హనీమూన్ కెళ్ళారు. వీలైనంత వరకూ విలవ ఫలహారాలు చేసుకుని దగ్గర పెట్టుకున్నారు. పనీ-పాటూ లేకుండా, పిల్లల సతాయింపు, గొడవలూ లేకుండా భర్తతో తిరుగుతుంటే ఎంతో హాయిగా వుంది ఊర్మిళకు. ఆఫీసు పనులు, ఆర్థిక ఇబ్బందులూ లేకుండా అర్థాంగితో కల్పి ఫలహారాలు తింటూ తాజ్‌మహల్ చూస్తుంటే కొత్త యవ్వనంతో పాటు భార్య మీద బోల్డంత ప్రేమ పొంగింది మూర్తికి. లడ్డూలు తింటూ పెళ్ళి రోజు ప్రారంభించారు. రకరకాలుగా ఫోటోలు దిగారు. ఆ రాత్రి మొదటి రాత్రిలాగే గడిపారు. మాతన ఉత్తేజంతో మర్నాడే

తిరుగుప్రయాణమయ్యారు. దారిలో పిల్లల్ని తెచ్చుకున్నారు.

ఇంటిముందు ఆటో దిగారు. కాంపౌండు గేటు తీసుకుని లోపలికొచ్చేసరికి- గుమ్మం ముందు పాలప్యాకెట్లు, న్యూస్ పేపర్ల గుట్ట చూసేసరికి ఇద్దరికీ గుండె ఆగినంత పనయ్యింది.

"నా మతిమండ! హనీమూను సందట్లో పాలవాడికీ, పేపరువాడికీ ఒద్దని చెప్పడం మర్చిపోయానండీ..." దిగాలుగా అంది ఊర్మిళ.

మళ్ళా ఏడుపొచ్చింది లక్షణమూర్తికి. వాటి ముందే చతికిలబడి "బెకబెకబెక... పకపకపక" మన్నాడు తల పట్టుకుని!

"అయ్యో! అదేమిటండీ... ఎవరైనా చూస్తే మీకు పిచ్చెక్కిందనుకుంటారు. కింద చతికిలబడ్డారేమిటి... లేవండీ... లెమ్మంటూంటే..." బలవంతంగా అతడ్ని లేపి ఇంట్లోకి లాక్కొచ్చింది. పాల పేకెట్లూ పేపర్లూ లోపల పడేసింది. "నాకు మాత్రం బాధగా లేదూ?" అంది. "ఇంకా నయం ఎవ్వరూ ఎత్తుకుపోలా" అంది. బెకబెకలాడే ఓపిక లేక సైలెంటుగ త్వరత్వరగా తయారై ఆఫీసుకెళ్ళిపోయాడు మూర్తి.




"ఏంవోయ్! ఇవాళ పది నిమిషాలు పెంద్రాళే వచ్చేశావే... ఇంట్లో ఏదైనా గొడవ పడ్డావా?" క్లర్కు గుర్నాదం అడిగాడు. మిర్రి చూసి తన సీట్లో కూలబడ్డాడు.

"హాపీ జర్నీ ఎలా వుందోయ్?" కన్ను గీటుతూ కృష్ణారావు.

"ఇదిగోవోయ్... నీకేదో ఇంటర్వ్యూ కాల్ వచ్చింది" అంటూ కవరందించాడు రాంబాబు. "తప్పదియ్యి... చూసేశాడన్నమాట. ఎధ్వానీ... ఎధవా..." గొణుక్కుంటూ కవరు తీసి చూశాడు. ధనలక్ష్మి బ్యాంకు వాళ్ళది. రేపే ఇంటర్వ్యూ కూడా. ఎన్నాళ్ళగానో ఎదురు చూస్తున్న ఇంటర్వ్యూ. చాలా సంతోషమనిపించింది. సాయంత్రం వరకూ ఎలాగడిపాడో- మర్నాటికి శెలవు రాసేసి ఇంటికి చేరుకున్నాడు. ఆ రాత్రి సరిగ్గా నిద్రే పట్టలేదు. ఏం ప్రశ్నలడుగుతారో... ఏం బట్టలేసుకోవాలి... ఆలోచనలు... ఎప్పటికో నిదపోయాడు.

* * *

"లే! లే! లే! లేలేలే నా రాజా... లేపమంటావా..."

"ఆరేసుకోబోయి పారేసుకున్నాను హరి! హరి..."

"ఏవండోయ్! గుడి దగ్గర్నుంచి పాటలొస్తున్నాయి... పెంద్రాడే లేపన్నారుగా ఏదో ఇంటర్వ్యూ వుందన్నారు?..."

"ఇంటర్వ్యూ" అన్న మాట వినబడగానే తకీమని లేచి కూచున్నాడు. చకచక చన్నీళ్ళ స్నానం చేశాడు. టిఫిన్ కోసం ఆగలా. ఆవకాయ ముక్క నంజుకుని పెరుగన్నం తినేశాడు. ఇహ బట్టలేసుకోవాలి. "వైట్ కాలర్ జాబ్" కాబట్టి వైట్ డ్రస్ వేసుకుంటే? ఛ! ఇట్టే మాసిపోతాయి. ఆ! భలే ఐడియా! పెళ్ళివాడు మాంగారు కుట్టించిన సూటు వుందిగా! దర్జాగా వేసుకుంటే? 'ఎస్! ఫస్టుక్లాసుగా వుంటుంది.'

"నీ బుర్రే బుర్రరా మూర్తీ" తల మీద రెండు చేతుల్తో టపటప కొట్టుకుని తన్నుతాను అభినందించుకున్నాడు. బీరువాలో అడుగున వున్న సూటు బైటికి తీశాడు. కాస్త నలిగింది. ఇస్త్రీ చేసుకుని, ఫారిన్ సెంటు కొట్టుగొని... తన ఆలోచనలకి తానే మురిసిపోతూ, ఈలవేస్తూ సూటు ఇస్త్రీ చేసుకున్నాడు. అంతలో ఊర్మిళ వచ్చిందక్కడికి.



"ఏమిటీ- ఈ సూటు వేసుకుంటారా? పద్తుందనే? పదేళ్ళ క్రితంది. ఇప్పుడు మీ బొజ్జా... లావూ...

హ్హ... హ్హ... హ్హ..." కొంగు నోటికడ్డంపెట్టుకొని నవ్వసాగింది.

"నోరుముయ్యి! అపశకునపక్షీ! శుభమాంటూ వేసుకుంటుంటే- నువ్వే చూస్తావుగా- నీ కంటే బొత్తిగా తలకాయ లేదు. నేనలా కాదే- ఐడియాలు, ఉపాయాలు, చిట్కాలు... బోల్డు...! సరే- నువ్వు బైటకెళ్ళు- బట్టలు మార్చుకోవాలి."

నవ్వుకుంటూ వచ్చేసింగదామె.

అరగంట తర్వాత గదిలోంచి బైటకొచ్చాడు లక్ష్మణమూర్తి.

చూడగానే పకపక నవ్వి "అదేమిటీ కోటుకి కింది ఆఖరి గుండీ మాత్రం పెట్టుకుని మిగతావి ఒదిలేశారేం?"

"అదంతేలే- చెప్పాగా ఉపాయంతో ఏదైనా చేయొచ్చని! అన్ని బటన్సూ ఎలాగూ పట్టవు. ఇదుగో ప్యాంటు చూడు... నడుం దగ్గర గుండీలు పెట్టుకోనేలేదు. అసలే సైటు గనుక ఎలాగూ జారదు. పైన కోటు కవర్ చేస్తుందీ... చూశావుగదా నా ఐడియా!

"ఇవి ఎక్కించడానికి అరగంట పట్టిందన్నమాట. తిరిగి వస్తాయా లేక కత్తిరించాలా? ఐనా సరుకు బుర్రలో వుండాలిగానీ సూటూ బూటులోనా?"

"ఛాల్లే పోదూ..." సెంటు స్ప్రే చేసుకుంటూ కసిరాడు. గోల్డ్‌పెన్ కాప్, తెల్లని జేబురుమాల కనపడేలా జేబులో పెట్టుకున్నాడు. బ్రీఫ్‌కేస్ శుభ్రంగా తుడిచి పట్టుకున్నాడు. భార్యని ఎదుర్రమ్మన్నాడు. ఆమె వయ్యారంగా, ముసి ముసి నవ్వుల్తో ఎదురొచ్చింది.

రోడ్డు మీదకు వచ్చి అడ్రసు చెప్పి ఆటో

ఎక్కాడు. పది నిమిషాలలో 'ధనలక్ష్మి బ్యాంక్' వారి బిల్డింగ్ ముందు దిగాడు. జాగ్రత్తగా అడుగులో అడుగేసి నడిచాడు. నిజమేమరి. అది ప్యాంటు కోటులాగ లేవు. స్కిన్ టైట్ షల్వార్, పైజమా లాగుంది. ఇంకా గంట టైముంది. ఓ పొడవాటి హాల్లో వరుసగా సోఫాలు వేసి వున్నాయి. ఎర్రని మెత్తని కార్పెట్ పరిచి వుంది.

తనలా వచ్చినవాళ్ళు పాతిక మంది దాకా వున్నారు. అందరూ తనవంక వింతగా చూసినట్లనిపించింది. నవ్వు దాచుకుంటున్నట్టు అనుమానమూ కల్గింది. వీళ్ళు నవ్వితే ఎంత, నవ్వకపోతే ఎంత? అనుకుని కాంపిటీటివ్ బుక్కు తీసి చదవసాగాడు. గంట గడిచింది. అధికారులు వచ్చారు. ఇంటర్వ్యూ ప్రారంభమైంది. తనది ఇరవయ్యోవ నంబరు. ఓరి దేవుడా! ఎప్పటికయ్యేనో... ఈ టైటు కోటు, బూటుతో కూర్చోలేక, లేవలేకే గాదు, నంబర్ 'వన్' కెళ్ళాలన్నా చాలా... నిఝంగా ముళ్ళమీద కూచున్నట్టే కూచున్నాడు.

'లంచ్' టైం దాటిపోయింది. ఏదన్నా హోటలుకెళ్దామన్నా ఇబ్బందిగానే వుంది ఈ బట్టలతో... అనుకున్నాడు. కడుపులో కరకరకర...

ఎట్టకేలకు సాయంత్రం నాలుగౌతుండగా తనకు పిలుపు. గబగబా జేబులో దువ్వెన తీసి క్రాపు దువ్వుకొని, జేబురుమాలుతో ముఖం తుడుచుకున్నాడు. మల్లెపూవు లాంటి జేబురుమాలు మడ్డి రంగులో తేలింది. షోగ్గా జేబులో పెట్టుకోలేక పిడికిట్లో బిగించి, బ్రీఫ్‌కేసుతో లోపలికి నడిచాడు ప్యూను వెంట.

పంచపాండవుల్లా ఐదుగురు అధికారులు కూర్చొని వున్నారు. సీటు చూపించారు. కూర్చున్నాడు విష్ చేసి.

ఇద్దరు సర్టిఫికెట్స్ చూడడం మొదలుపెట్టారు. మధ్యలోని ధర్మరాజు ప్రశ్నలు ప్రారంభించాడు. "మీ పేరు?" అంటూ...

"గార్ల లక్ష్మణమూర్తి."

"మీకు గారెలంటే ఇష్టమేనా?" భీముడు ప్రశ్నించాడు.

"ఇష్టం, చాలా ఇష్టం. పెరుగు గారెలు మరీనూ తింటే గారెలే తినాలి. వింటే భారతం వినాలి. వుంటే ధనలక్ష్మి బ్యాంకులోనే వుండాలి" నవ్వుతూ జవాబిచ్చాడు.

అందరూ గలగలగల నవ్వారు.

"గుడ్.. పరమశివుడ్ని పాట పాడమంటే ఏం పాడ్తాడు?"

"నన్ను వదలి నీవు పోలేవులే... అని గంగతో... "ఇల్లాలే ఈ జగతికి జీవన జ్యోతి" అని పార్వతితో పాడ్తాడు.

"భేష్! బ్రహ్మ సృష్టిలో మునిగిపోయి శారదాంబ పిలుపు వినడు. అప్పుడామె ఏ పాట పాడుతుంది?"

"పిలచినా బిగువటరా... ఔరర... వనిత తానే వలచి వచ్చినా" అంటూ పాడుతుంది.

"వెరీగుడ్. ప్రసూతి కేంద్రంలో నర్సమ్మ ఏ పాట పాడుతుంది.

"చెలియా 'కన'రావా" అని- ఆడపిల్ల పుట్టిందనుకోండీ- కుడి ఎడమైతే పొరపాటు లేదోయ్" అనీ...

"భలె భలే... నువ్వు మూగవాడివనుకో... మీ ఆవిడ కన్పించదు. "ఆవిడ ఏది?" అని ఇతరుల్ని ఎలా అడుగుతావు?

"ఈలేస్తూ 'చిన్న డాన్సు చేసి, ఒయ్యారంగా నడిచి, రూపాయనోట్లు జాకెట్లో దోపుకుంటూ, పిడికిలి చూపి- ఏది?' అని యాక్షన్ చేసి అడుగుతా.


"వెరీ వెరీ గుడ్. నీకు జాబిచ్చేశామనుకో. ఓ గజదొంగ మన బ్యాంకు దోచుకోవాలని బ్యాంకులో ప్రవేశించాడు. అప్పుడు నీవెలా ఎదుర్కొంటావు?"

"జాబిచ్చేశామనుకో..." అనే శబ్దం వినగానే వెయ్యి ఏనుగుల బలం వచ్చేసిందతడికి. ప్రక్కనే నిలబడి వున్న ప్యూను 'గజదొంగ'లా కన్పించాడు. అంతే-అతడిపైకి లంఘించాడు. ఎడాపెడా గుద్దాడు. ప్యూను లబోదిబోమన్నా పట్టించుకోలే. ఇహ ఇలాగే వూర్కొంటే ఒళ్ళు హూనం అవక తప్పదని తానూ ఎదురుతిరిగి పెడీల్, పెడీల్మనిపించాడు ప్యూను.

కళ్ళముందు నక్షత్రాలు రాలుతున్నట్టు... చెవి గూబలు గుయ్యి, గుయ్యిమంటూ స్పృహ


# మీరు 1965కు ముందు పుట్టినట్టయితే ఈ ప్రకటన పూర్తిగా చదవండి

25 సంవత్సరాల వయసు దాటిన ప్రతి 10 మందిలో 9 మందికి జుట్టు రాలిపోతుంది...
కాని వారికి ఆ సంగతి తెలియకపోవచ్చు.



**ఆ 9 మందిలో మీరు ఒకరా ?**
**నేడే ఈ పరీక్ష చేసి చూడండి.**


ఒక దువ్వెన తీసుకుని మీ జుట్టుని వేగంగా దువ్వండి. దువ్వెనలోకి ఏదైనా జుట్టు వచ్చినట్టయితే మీ జుట్టు రాలిపోతున్నదన్నమాట.

**ప్యూర్ సిల్వ్రిక్రిన్ దీనికి పరిష్కారం**

మీ జుట్టుకి ప్రకృతిసిద్ధమైన పోషక పదార్థాలు అతి కీలకమైన అమినో-యాసిడ్లు: వీటి లోపం వల్లనే జుట్టు పల్చబడుతుంది. ఈ లోపాన్ని సరి చేసేందుకు వైజ్ఞానిక పద్ధతిలో పరిశోధింపబడిన సూత్రాన్ని ఒక్క ప్యూర్ సిల్వ్రిక్రిన్ మాత్రమే కలిగి ఉంది. ఇది ఏ విధంగా అంటే:

1. ప్యూర్ సిల్వ్రిక్రిన్ మీ జుట్టుకు ప్రకృతి సిద్ధమైన పోషక పదార్థాలైన 17 కీలక అమినో యాసిడ్‌ల అపూర్వ సమ్మేళనం
2. రేడియో ట్రేసింగ్‌ని ఉపయోగించి ఒక ప్రపంచ ప్రఖ్యాత ప్రక్రియ, ప్యూర్ సిల్వ్రిక్రిన్ జుట్టు మొదళ్ళను త్వరితంగా చేరుకుని జుట్టుకి లోపించిన సహజ పోషక పదార్థాలను తిరిగి సమకూర్చి, జుట్టుని తిరిగి ఆరోగ్య వంతంగా చేస్తుందని రుజువు పరుస్తోంది.

ఉత్తమ ఫలితాలు లభించేందుకు, మీ జుట్టు ఒత్తుగా తిరిగి మామూలు స్థితికి చేరుకునే వరకు ప్యూర్ సిల్వ్రిక్రిన్‌ని రోజుకి రెండు సార్లు మీ తలకు మర్దన చేయండి.







ఇప్పుడే చర్య తీసుకోండి!
ప్యూర్ సిల్వ్రిక్రిన్‌ని
ఈ రోజే వాడి చూడండి!

**ప్యూర్ సిల్వ్రిక్రిన్**

O&M/170/Tel M

తప్పుతున్నట్టనిపించింది మూర్తికి. అయినా ఓపిక తెచ్చుకుంటూ-

"ఒ(రేయ్ నా కొడకా-నా కంఠంలో (ప్రాణమున్నంతవరకూ-నా బొందిలో చలనమున్నంతవరకూ-అంతిమ క్షణంవరకూ వీరోచితంగా పోరాడ్తా(నా. మా బ్యాంకులో డబ్బు "నిన్ను" తీసికెళ్ళనిస్తా(నా? అంటూ అరుస్తూ మూందుకదుగేయబోయి తూలాడు. పంచపాండవులు ఐదుగురూ అప్పటి వరకూ "స్టాప్! చాలు... చాలు... ఆపండి" అంటూనే వున్నారు.

అర్జునుడు, భీముడు అతడ్ని బలవంతంగా కూచోపెట్టారు. "వెరీగుడ్ మిస్టర్ మూర్తీ! నీ స్వామిభక్తికి మెచ్చాం. త్వరలో అప్పాయింట్‌మెంట్ ఆర్డర్ పంపిస్తాం. నౌ యు కెన్‌గో" అన్నారు.

లేచి నించున్నాడు. చల్లగాలి ఒంటికి తగుల్తూ హాయిగా వుందనిపించింది. (బ్రీఫ్‌కేస్ కోసం వంగి అప్పుడు చూసుకున్నాడు. ప్యాంటు సీటు, తొడల దగ్గర కుట్లూడి జారి (వేళ్ళాడుతోంది. కట్‌(డాయరు కన్పిస్తోంది. అందుకే చల్లగాలి తగుల్తోంది.

ఐదుగురు అధికారులూ గుడ్లప్పగించి చూస్తున్నారు, నవ్వు బిగించి.

ఫ్యూను నవ్వుతో పొట్ట పట్టుకుని మెలికలు తిరిగి పోతున్నాడు.

"ఓరి దేవుడా! (దౌపదీ వ(స్త్రాపహరణంలాంటిదేమి సీను? ఇప్పుడేమిటీ దారి? ఉపాయంగా తొఱుక్కుని అపాయంలో పడ్డాడే?... తప్పదు. ప్యాంటులాగి నడుం దగ్గర బిగించి గుప్పెట్లో పట్టుకున్నాడు. మరో చేత్తో (బ్రీఫ్‌కేసు పట్టుకుని ఎవ్వరికేసీ చూడకుండా బిరబిర నడిచి బైటపడి కన్పించిన ఆటోలోకి జంప్‌చేసి పోనిమ్మన్నాడు.

ఆటో ఇంటి ముందు ఆగింది. బుదుక్కున ఇంట్లో దూరి తన గదిలోకెళ్ళి ఆ సూటు పీకిపారేసి లుంగీలోకి మారాడు. "పోనీలే-(వతం చెడ్డా ఫలితం దక్కినట్టు సూటు చిరిగినా జాబొచ్చింది" అనుకున్నాడు. "అయ్యగారూ డబ్బులు!" అరుస్తున్నాడు ఆటోవాడు. ఇచ్చేశాడు. అప్పుడు గమనించాడు. పిల్లది ఆరున్నొక్క రాగం తీస్తోంది. "ఎందుకురా చెల్లి ఏడుస్తోందీ" అనడిగితే "ఒళ్ళు మండి లాఠీఛార్జీ చేశా" అన్నాడు చేతిలో బెత్తం చూపిస్తూ- కొడుకు.

ఇంతలో చేత పేకట్టుతో భార్య (ప్రవేశించింది.

"ఎక్కడికెళ్ళావే-పిల్లల్ని వదిలేసి?" కోపంగా అడిగాడు.

"ష్! అరవకండీ. రేపు 'వర్లక్ష్మి(వతం. మీ గురించే భక్తిగా, (శద్ధగా పూజ చేసుకుందామనీ కొత్త చీరకొనుక్కొచ్చా. ఎంతనుకున్నారూ? రెండొందలే" అంది.

మధ్యాహ్నం తిండి లేక, సూటు చిరిగీ తానొస్తే- ఇది రెండొందలు తగలేసి-పూజ చేస్తుందట... ఆ చీర లేకుండా పూజ చేసినా ఆ దేవుడు వింటాడు.

"ఏమే... నీకు బుద్దెప్పుడొస్తుందే- ఒసే... నిన్నేనే...".

"అబ్బబ్బ ఏమిటండీ- అంత బుద్ధిలేని పనులు నేనేం చేశామా? పైగా ఏమేవ్! ఒసేవ్, అది, ఇది అనవద్దని వెయ్యిసార్లు చెప్పా. ఈసారి సీరియస్‌గా చెప్తున్నా! అలా పిలుస్తుంటే నాకు చిదరగా వుంది. మరోసారిగానీ నన్ను 'ఏమే' అంటే నేను మిమ్మల్ని "ఏరా" అంటా! ఆ!!"

"ఒసినీ... ఎంతకు తెగించిందీ... బరి తెగించి పోతున్నారీ ఆడాళ్ళు. నా మీద గౌరవం మానవిది నా గురించి పూజలు చేయడమా? ఆహా ఏమి పతి(వత? కప్పు కాఫీ ఇవ్వలేదుగానీ రెండొందలు పెట్టే చీర కొన్నది. రెండొందలు... రెండొందలు..." అతడికి తిరిగీ ఏడుపు ముంచుకొచ్చింది.

పకపకపక... బెకబెకబెక... ఆహ్వాహ్వాహ్వా... విరగబడి నవ్వసాగాడు. విశ్శబ్దంగా ని(ష్క్రమించింది భార్య.




* * *

బ్యాంకు ఉద్యోగంలో చేరాడు మూర్తి. అందరూ స్కూటర్లలో వస్తున్నారు. తాను కూడా బ్యాంకులో లోను తీసుకొని స్కూటరు కొన్నాడు. అంతా చాలా మెచ్చుకున్నారు. "మంచి పనిచేశారు! చాలా బావుంది" అని భార్య మరీ మరీ మెచ్చుకునేసరికి గర్వంగా ఫీలయ్యాడు.

మర్నాడు- కొడుకు పేచీ పెట్టాడు. "నాన్నా! ఈరోజు ఆగస్టు ఫిఫ్టీన్ కదా- ఫ్లాగ్ హోస్టింగ్ వుంది. పేరెంట్సు రావాలట. స్కూటర్లో మనిద్దరం వెళ్దాం. రెండు రూపాయలు తెమ్మన్నారూ" అంటూ.

మంచి మూడ్‌లో వుండి సరే పదమన్నాడు. ఇద్దరూ స్కూలు చేరారు. దానిపేరు ఎక్సలెంట్ స్కూలు. అదో (ప్రయివేటు స్కూలు. హెడ్ మాస్టర్ని కల్సుకున్నాడు.

"అంతా రెడీసార్! ఇంక 'చీఫ్ గెస్టు' రావడమే ఆలస్యం" అన్నాడాయన. పది, ఇరవై, పలభై, అరవై నిమిషాలు గడిచాయి గానీ చీఫ్‌గెస్టు రాలేదు. ఎ(రని ఎండలో అందరి ముఖాలూ వాడిపోయాయి.

"హు! ఏదో మర్యాదిచ్చి ఇన్వైట్ చేశానుగానీ ఈ జెండా ఎగరెయ్యలేనా?" అంటూ అరిచి తానే జెండా తాడు పట్టుకుని లాగాడు. అందరూ 'హమ్మయ్య' అనుకుని చప్పట్లు కొట్టారు. మూర్తికి మాత్రం ఎందుకో ఫక్కున నవ్వొచ్చింది. బిగించారు.

చాక్లెట్లు, ఆటలూ, పాటలూ, బహుమతులూ-అంతా అయ్యాక కొడుకుని తీసుకుని ఇల్లు చేరాడు మూర్తి. మాటి మాటికీ హెడ్‌మాస్టరు అన్న మాటలు జ్ఞాపకం వచ్చి... ఒకటే నవ్వసాగాడు.

హ్వా హ్వా హ్వా హ్వా! ఓ... హ్వా హ్వా హ్వా హ్వా... భార్య పరిగెత్తుకుంటూ వచ్చింది. "ఏమైందండీ? ఎవరైనా పోయారా? మీ ఆఫీసరేమైనా తిట్టాడా? చెప్పరేమండీ..."

"అది కాదూ... హెడ్ మాస్టరూ... హహహహో..."

"హెడ్‌మాస్టరు తిట్టాడా? వాడికేం మాయరోగమండీ, లేదులే-ఊరుకోండి. పొయ్యిమీద పోపు మాడిపోతుందేమో- వస్తా- ఊరుకోండి" అంటూ ఆమె వెళ్ళిపోయింది. అతడు నవ్వుతూనే వున్నాడు.

మర్నాడు కొడుకుని స్కూలు దగ్గర దించి బ్యాంకుకు బయల్దేరాడు. ఎదురుగా స్పీడుగా లారీ ఎదురొచ్చింది. తప్పుకునేంతలో జరిగిపోయింది యాక్సిడెంటు. చూసినవాళ్ళు మూర్తిని హాస్పిటల్లో జాయిన్ చేశారు. చాలా అదృష్టవంతుడు గాబట్టే గాయాలతో బైటపడ్డాడు.

హాస్పిటల్లో ఒంటినిండా కట్లతో భర్తని చూసి 'భోరు' మంది ఊర్మిళ. "మొన్ననే కదండీ 'వరలక్ష్మి(వతం' చేసుకున్నామా-ఇంతలోకే ఇంత ఘోరమా!" అంటూ ఏడ్చింది. కాస్సేపట్లో నిలదొక్కుకుని- "ఈ రోజు నా పుట్టి(నోజు. మిమ్మల్ని సర్‌(ప్రైజ్ చేద్దామనుకున్నా. నా చీర బాగుందా? కొత్తచీర! ఇవిగో గారెలు, బూరెలు, పాయసం, పులిహోర... క్యారేజీలో తెచ్చాను. తింటారా? ఓ... కట్లు గదూ- నే తినిపించనా?" అడిగింది.

"ఏమిటే మళ్ళా కొత్తచీరా? డబ్బులెక్కడివి?"

"అప్పే లెండి. రెండు దఫాలుగా ఇవ్వచ్చు. రెండొందలరనై. ఇప్పుడు మీరు బ్యాంకి ఉద్యోగాయె. నాసిరకం చీరలేం బావుంటాయి...?"

ఒంటి దెబ్బలకంటే బాధగా వుంది భార్య తీరు. రెండొందలరనై... రెండొందలరనై...

వచ్చేస్తోంది. ఏడుపొచ్చేస్తూంది!

పకపకపక... మొదలెట్టాడు.

శరీరం నిండా కట్లతో అంత హాయిగా ఎలా నవ్వుతున్నా డబ్బా... ఏమైనా గ్రేట్- అనుకుని మిగతా నర్సులూ, పేషెంట్లూ నవ్వసాగారు.

అంతలో డాక్టరుగారు వచ్చారు. అంతా నిశ్శబ్దమైనారు.

"డాక్టర్! ఆయన్ని ఎప్పుడు డిశ్చార్జి చేస్తారు?" అడిగింది ఊర్మిళ.

"వారం రోజులు చాలమ్మా. ఇంటి దగ్గరే రెస్టు తీసుకోవచ్చు. మందులు వాడాలి..." అన్నారు.

అన్నట్టుగా వారం రోజులకల్లా డిశ్చార్చి చేశారు మూర్తిని. మధ్యలో తల్లిదండ్రులు, అత్తమామలూ, బంధువులూ, స్నేహితులూ వచ్చి చూసెళ్ళారు. ఖర్చు! ఖర్చు! ఖర్చు!

అప్పు! అప్పు!! అప్పు!!! ఆ బరువు తల్చుకుంటే-గుండె భేజారైపోతూంది. ఏమి చేయాలి? పార్ట్‌టైం జాబ్ చేస్తే? ఆలోచనల్లో పడ్డాడు.

* * *

డిశ్చార్జై వచ్చేశాడు.

బైట ఏదో పెద్దపెద్ద కేకలు వినిపిస్తోంటే నెమ్మదిగా లేచి కిటికీ దగ్గరకొచ్చి బైటకి చూశాడు. మేడ మీద ఆయన క్రిందింటాయనతో అరుస్తున్నాడు. "మురికి నీళ్ళు పై నుండి పొయ్యడానికి మాకేం బుద్ధీ జ్ఞానం లేదనుకుంటున్నారా? బాల్కానీలోంచి మా వంటిగాడు ఉచ్చపోసుంటాడు అంతే..." అంటూ ఇంకా ఏదో అనేలోగా పాపం ఆ క్రిందింటాయన వాంతి ఆపుకుంటూ బాత్‌రూమ్‌లోకి పరిగెట్టాడు. నిట్టూర్చి వెనుదిరిగాడు మూర్తి.

మర్నాడే వినాయక చవితి. వినాయకుడి బొమ్మ, పత్రి, పళ్ళు తేవడానికి వెళ్ళాడు. జనం జనం జనం... ఎలాగైతేనేం బొమ్మ, పత్రి, పళ్ళు, తమలపాకులు, పువ్వులు సంపాదించి ఇంటికొచ్చాడు. అన్నీ జాగ్రత్తగా టేబుల్ మీద పెట్టాడు.

తెల్లారింది. స్నానం చేసి పాలవెల్లి అలంకరించాలని "ఏమండీ! పత్రి ఎక్కడ పెట్టారు?" అనడిగింది.

"టేబుల్ మీద! లోపల్నుంచి అరిచాడు.

"లేవే...' అంది చుట్టూ చూస్తూ. వంటిది టీ.వీ.లో ముద్దు సీను కళ్ళప్పగించి చూస్తోంది. ఠక్కున టీ.వీ. ఆఫ్ చేసింది.

"ఏమయ్యాయి?" తల తుడుచుకుంటూ వచ్చాడు.

"నేనే ఆ చెత్తంతా డస్ట్‌బిన్‌లో పారేశాను డాడీ. మీరేగా టేబుల్ శుభ్రంగా వుంచమందీ" అన్నాడు కొడుకు.

"మరి బొమ్మ కూడానా?"

"అది గూట్లో పెట్టా"

"సరే- నా ఖర్మ- ఏ చేద్దాం. మళ్ళా ప్రయత్నిస్తా" అంటూ వెళ్ళి తిరిగి తిరిగి ఖాళీ చేతుల్తో ఇంటికి వచ్చాడు.

పూజ గూట్లో వినాయకుడ్ని పెట్టి, పూలు, పళ్ళు, నైవేద్యంతో పూజ చేసుకుని కొత్త చీరతో ఎదురొచ్చింది ఊర్మిళ.

"ఎక్కడిదీ చీర?" భయంగా అడిగాడు.

"వినాయకచవితి కదండీ! కొత్త చీర లేకపోతే ఎలా? కొన్నాను- మూడొందలే..."

మళ్ళీ ఏడుపు ముంచుకొచ్చింది. పకపకపక లాడటం మొదలెట్టాడు.

అంతలో పక్కింటి పంకజాక్షి వచ్చి "ఏమదృష్టం వదినా నీది! అన్నయ్యగారు ఇంట్లో వుంటే చాలు! ఎంత సందడో... ఎప్పుడూ నవ్వులే మోగుతుంటాయి పకపకపక... ఆ చేత్తోనే కాస్త కాఫీ పొడి,చక్కెర, కందిపప్పు, ఉప్మారవ్వ, మావె అప్పివ్వమ్మా... ఏవిటో ఘుమఘుమ వాసనలొస్తున్నాయి..."


అది విన్న లక్ష్మణమూర్తి ఇంకా పకపకపక నవ్వాడు. పంకజాక్షి కూడా బావుండదని తామూ నవ్వసాగింది.

విధిలేక ఊర్మిళ కూడా.

ఇదంతా భలే వుందని పిల్లలూ నవ్వారు.

వినాయకుడూ, మూషికం కూడా నవ్వారు.



ఆయ్యా, ఆయా బబూల్ కీ బహార్!



ప్రతి పదిమందిలో తొమ్మిది మంది చిగుళ్ల జబ్బులతో బాధపడ్తున్నవారే. దంతక్షయానికి ముఖ్యకారణం ఈజబ్బులే. బబూల్ టూత్‌పేస్ట్‌లో నల్లతుమ్మ సారమున్నది. ఇది, చిగుళ్లను బలపర్చుకోడానికై అందరికీ తెలిసిన, అందరూ నమ్మిన పారంపరిక ప్రాకృతిక ఉపాయము. దీనితో చిగుళ్లకు ఎక్కువ స్వస్థత చేకూరుతుంది. ఫలితంగా పళ్లకు మరింత గట్టిదనం, శ్వాసలో మరింత తాజాదనం!

BALSARA

బల్సారా— టూత్‌పేస్ట్ విశేషజ్ఞులు




ఇంటిల్లిపాదికీ ఉపయోగకరం! ధర స్వల్పం!

Chaitra-B BLS 952 R TEL